హస్తంలో ముదిరిన అంతర్గత విభేధాలు

- వివాదాల్లో కూరుకుపోతున్న కమాన్‌పూర్ కాంగ్రెస్ శ్రేణులు
- నాయకుల మధ్య ఘర్షణలు.. తోపులాటలు.. దాడులు

కమాన్‌పూర్, మార్చి 18: హస్తం పార్టీలో అంతర్గత విభేదాలు ముదురుతున్నాయి. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియోజకవర్గమైన మంథనిలోని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తరుచు వివాదాల్లో చిక్కుకుంటూ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ వ్యవహారం కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారిందని సర్వత్రా చర్చ కొనసాగుతుంది. పార్లమెంట్ ఎన్నికల వేళ కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీలో పొడచూపిన విభేధాలు నాటి నుంచి నేటి వరకు రోజుకో మలుపు తిరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య నెలకున్న అంతర్గత విభేధాలతో ఆధిపత్య పోరుతో పాటు ఆ పార్టీ శ్రేణుల మధ్య ఘర్షణలు..తోపులాటలు ..దాడుల పర్వంతో పాటు ఇతరులతో ఘర్షణలు పడడం పరిపాటిగా మారింది. ఆదిలోనే కాంగ్రెస్ పార్టీలో నెలకున్న అంతర్గత విబేధాల వ్యవహారం మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్‌బాబు వద్దకు పంచాయతి చేరినా పరిష్కారం కాలేదు. దీంతో నాయకుల కలహాలు రోజురోజుకూ మరింత జఠిలమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా .. ఆ పార్టీ శ్రేణులు గొడవలు పడుతున్నా.. కొట్లాడుకుంటున్న ఆ పార్టీ పెద్దల పట్టింపులేని ధోరణితోనే విబేధాలు ముదిరి పాకానపడుతున్నాయని గుసగుసలాడుకుంటున్నారు. పార్టీ నేతల మధ్య ఉన్న అంతర్గత విబేధాలను పరిష్కరించడంలో మంత్రి శ్రీధర్‌బాబు జాప్యం చేయడంతోనే ఆ పార్టీ నాయకులు పరస్పరం కొట్టుకునే పరిస్థితికి దారి తీసిందనే వాదనలు వినిపిస్తున్నాయి. పార్టీలో కొనసాగుతున్న విబేధాలను పరిష్కరించేలా మంత్రి చర్యలు తీసుకుంటారా.. లేదా అన్నది వేచి చూడాల్సిందే. సమస్య పరిష్కారం కాకుంటే రాబోయే కాలంలో కమాన్‌పూర్ కాంగ్రెస్ పార్టీలో మరింతగా ఆ పార్టీ శ్రేణుల మధ్య ముదిరి మరిన్ని గొడవలకు దారితీసే అవకాశాలున్నాట్లు ఆ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముచ్చటించుకుంటున్నారు.

వేతనాలు ఇవ్వక తొలగించారు

ఒంటికాలిపై నిరసన.. వేతనాలు చెల్లించాలని వేడుకోలు

జూలపల్లి, మార్చి 18 : తపాలా శాఖ ఉన్నతాధికారుల తీరే వేరు. దాదాపు ఏడు నెలలు పని చేయించుకొని చిల్లిగవ్వ ఇవ్వక విధుల నుంచి తొలగించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా వేతనం చెల్లించడం లేదంటూ బాధితుడు అమరగాని శ్రీకాంత్‌గౌడ్ జూలపల్లిలో బ్రాంచ్ పోస్టాఫీస్ ఎదుట మంగళవారం ఒంటికాలిపై నిల్చొని నిరసన తెలిపాడు. వివరాలిలా ఉన్నాయి. అధికారులు స్టాఫ్ గ్యాప్‌లో భాగంగా శ్రీకాంత్‌గౌడ్‌ను తాత్కాలిక ఏబీపీఎంగా నియమించారు. గతేడాది మే 25 నుంచి డిసెంబర్ దాకా పని చేశాడు. బ్రాంచ్ పోస్టాఫీస్ పరిధిలో జూలపల్లి, కోనరావుపేట, అబ్బాపూర్, నిమ్మపల్లి గ్రామాలకు వెళ్తూ బట్వాడా చేస్తూ తపాలా సేవలు అందించాడు. అధికారులు నెలకు రూ. 10 వేల చొప్పున చెల్లించాల్సిన వేతనం చెల్లించ లేదు. కొన్ని నెలల క్రితం

ఒంటికాలిపై నిరసన వ్యక్తం చేస్తున్న అమరగాని శ్రీకాంత్‌గౌడ్

పర్మినెంట్ ఏబీపీఎంగా అభిరామ్ అనే వ్యక్తి విధుల్లో చేరడంతో శ్రీకాంత్‌గౌడ్‌ను తొలగించారు. గతంలో కూసి నరేశ్ కొంత కాలం తాత్కాలిక ఏబీపీఎంగా పని చేసి వేతనాలు చెల్లించడం లేదని మానుకున్నాడు. బీపీఎం భావనకు వినతి పత్రం అందజేసి ఉన్నతాధికారులకు నివేదించాలని విజ్ఞప్తి చేశాడు.

డిమాండ్ మేరకు బొగ్గు రవాణా పెంచాలి

గోదావరిఖని, మార్చి 18: దేశంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతుందని, రానున్న మూడు నెలలు థర్మల్ కేంద్రాలకు సరిపడా బొగ్గు రవాణాను పెంచాలని సింగరేణి సీఎండీ బలరాం పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి భవన్ నుంచి సీఎండీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీఎంలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. సింగరేణితో ఇంధన ఒప్పందం ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు రోజుకు కనీసం 50రేకుల వరకు బొగ్గు రవాణా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రక్షణతో నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రానున్న మూడు నెలల్లో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, దిన్ని దృష్టిలో ఉంచుకోని ఉత్పత్తి, రావాణాకు విఘాతం కలగకుండా అన్ని కాంట్రాక్ట్‌లను ఆమోదం తెలిపినట్లు సీఎండీ తెలిపారు. అలాగే ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అన్ని గనుల్లో వేసవి జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు. ఈ ఏడాది నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను ముందుగానే చేరుకున్న ఆయా గనుల అధికారులను, కార్మికులను అభినందించారు. సంస్థ డైరెక్టర్లు డీ సత్యనారాయణ, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, జీఎం(సీపీపీ) ఎస్‌డీఎం సుభానీ, మనోహర్, ఎన్‌వీ రాజశేఖర్ రావు, ఏరియాల జీఎంలు ఉన్నారు.

మమ్ముల చంపినా భూములియ్యం

బైఠాయించిన మహిళలు, గ్రామస్తులు

రామగిరి, మార్చి 18: 'వ్యవసాయం చేసుకొని బతికే తమ పొట్టకొట్టవద్దని, ఇండస్ట్రియల్ పార్కు ఇక్కడ వద్దే వద్దని, మమ్ముల చంపినా భూములు ఇచ్చేదిలేదని' పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ రైతులు తేల్చిచెప్పారు. మంగళవారం రత్నాపూర్ శివారులో మేడిపల్లిలో స్థల పరిశీలన కోసం అధికారులు వస్తున్నట్లు సమాచారం మేరకు రైతులందరూ గ్రామ ప్రధాన కూడలికి వెళ్లి బైఠాయించారు. మంథని ఆర్డీవో సురేష్, ఇండస్ట్రీయల్ జోనల్ మేనేజర్ మహేశ్వర్ రావు, తహసీల్దార్ సుమన్, అధికారులను, పోలీసులను అడ్డుకున్నారు. మంథని సీఐ రాజు, ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వారించినా, రైతులు ససేమిరా అన్నారు. గోదావరిఖని ఏసీపీ రమేశ్ రైతులను చెదరగొట్టేందుకు యత్నించగా, స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. దాదాపు నాలుగు గంటల పాటు బైఠాయించి, అధికారులను అడుగు ముందుకు వేయనీయకుండా అడ్డుకున్నారు. దీంతో చేసేదేమి లేక వెనుదిరిగారు. రైతులు మాట్లాడుతూ ఇండ్రస్ట్రీయల్ పార్కు పేరుతో తమ గ్రామంలో వ్యవసాయ భూమిని కంపెనీలకు కట్టబెట్టేందుకు కొందరు ప్రజాప్రతినిధులు తెరచాటు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎవరేం చేసినా భూములు మాత్రం ఇచ్చే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. మా భూములు మాకే ఉండాలనీ ఆందోళన చేస్తే కేసులు నమోదు చేస్తామంటూ పోలీసులు చెబుతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కండ్లు తెరవాలని, భూములను ఆక్రమించి కంపెనీలకు ధారాదత్తం చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని సూచించారు.

సులభంగా అర్థమయ్యేలా బోధించాలి

జ్యోతినగర్(రామగుండం), ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 18: ప్రభుత్వ పాఠశాలలో ఆర్టిఫిషియల్ఇంటలిజెన్స్(కృతిమ మేధ)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధనకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోయ హర్ష అన్నారు. రామగుండంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అనంతరం గోదావరిఖనిలోని గాంధీ పార్కు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం ఎంపీపీఎస్ స్కూల్ ఆంగ్లం మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌లను ప్రారంభించి మాట్లాడారు. ముందస్తుగా జిల్లాలో 20 ప్రభుత్వ పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ విద్యబోధనను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు అనంతరం కలెక్టర్ ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో మాట్లాడి విద్యబోధను తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టర్ రామగుండంలోని తబితా ఆశ్రమాన్ని పరిశీలించారు. అలాగే గోదావరిఖనిలోని ఏరియా జనరల్ దవాఖాన నూతన భవన నిర్మాణ పనులు, దవాఖానలో కొనసాగుతున్న అంతర్గాత మరమ్మతు పనులను పరిశీలించారు. ఇక్కడ డీఈవో డీ మాధవి, ఏఎంఓ డాక్టర్ పీఎం షేక్, సంబంధిత అధికారులు ఉన్నారు.

పెద్దపల్లి కమాన్ వద్ద స్వాగతం పలుకుతున్న మహిళలు

కార్మికులతో కరచాలనం చేస్తున్న చందర్

వెంట వస్తున్న ఊరూ.. వాడా

- గోదావరి తల్లి కన్నీటి గోస మహాపాదయాత్రకు అడుగడుగునా ఘన స్వాగతాలు

పెద్దపల్లి, మార్చ్ 18(నమస్తే తెలంగాణ), పెద్దపల్లి రూరల్/సుల్తానాబాద్/సుల్తానాబాద్ రూరల్, మార్చి 18 : రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని గోదావరి తీరం నుంచి ప్రారంభమైన 'గోదావరి తల్లి కన్నీటి గోస మహాపాదయాత్ర'కు అడుగడుగునా ఘన స్వాగతం లభిస్తున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర పాటలతో కదులుతున్న పాదయాత్ర బృందానికి అడుగు పెట్టిన ప్రతీ ఊరూ, వాడ వారి వెంట కదిలి వచ్చి కుంకుమ తిలకాలు, మంగళ హారతులతో మహిళలు స్వాగతం పలుకుతున్నారు. తొలి రోజు 30కిలో మీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకొని రాత్రి 9గంటలకు పెద్దపల్లిలోని బంధంపల్లి స్వరూప గార్డెన్స్‌కు చేరుకుంది. మంగళవారం ఉదయం అక్కడి నుంచి ప్రారంభమైన పాదయాత్ర బృందానికి పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ వద్ద మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. పెద్దపల్లి బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రైల్వే స్టేషన్ రోడ్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ ముందు నుంచి స్థానిక అయ్యప్ప ఆలయ చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. పెద్దపల్లి పట్టణ పురవీధుల గుండా పెద్దపల్లి మండల చివరి గ్రామం పెద్దకల్వలకు చేరుకున్నారు. అదే పాదయాత్రగా సుల్తానాబాద్ మండల తొలి గ్రామం చిన్న కల్వలలోకి ప్రవేశించగా అక్కడ పెద్ద ఎత్తున మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అక్కడ

నినాదాలు చేస్తున్న నాయకులు

రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గౌడ కులస్తులు మోకుతాడును అందజేసి సన్మానించారు. సుగ్లాంపల్లి, సుల్తానాబాద్‌లలో మాజీ ఎంపీపీ బాలాజీరావుతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు వచ్చి మంగళహారతులో స్వాగతం పలికారు. సుల్తానాబాద్‌లోని ఓ ప్రైవేట్ వసతి గృహంలో భోజనానంతరం తిరిగి పాదయాత్ర ప్రారంభమైంది. కాట్నపల్లి, నర్సయ్యపల్లి, గర్రెపల్లి, దుబ్బపల్లి వరకు పూర్తి చేసుకొని కరీంనగర్ మండలం ముగ్ధుంపూర్ వద్ద కరీంనగర్ జిల్లాలోకి పాదయాత్ర ప్రవేశించింది. అక్కడి నుంచి ఇరుకుల్ల, దుర్శేడు, బొమ్మకల్‌ల మీదుగా బైపాస్ రోడ్డులో కరీంనగర్‌లోని ఎన్‌టీఆర్ చౌరస్తాలోని కేఎస్ఎల్ గార్డెన్‌కు చేరుకుంది. రెండో రోజు పాదయాత్ర పూర్తిగా ఘన స్వాగతాలతో ముగిసింది.

పాదయాత్ర చేస్తున్నది వీరే..

గోదావరి కన్నీటి గోస మహాపాదయాత్రలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్నారు. ప్రధానంగా బీఆఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ వెంట బొడ్డు రవీందర్, ఉప్పు రాజ్‌కుమార్, ముద్దసాని సంధ్యా రెడ్డి, గుర్రం పద్మ, కల్వచర్ల కృష్ణవేణి, పెంట రాజేశ్, పాముకుంట్ల భాస్కర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజు, కౌటం బాబు, బండారి ప్రవీన్, ఆర్మనపల్లి శ్రీనివాస్, కోడి రామకృష్ణ బచ్చాల రాములు, ఇరుగురాళ్ల శ్రావణ్,బుర్ర వెంకన్న, ఆవునూరి వెంకటేశ్, వెన్నం రవీందర్, పల్లె మధు, కడమంచి శివ, రేబెల్లి సాగర్, రామరాజు, కిరణ్‌జీ పాదయాత్ర చేస్తుండగా ఏ గ్రామానికి చేరుకుంటే అక్కడి నుంచి కొంత మంది పాదయాత్రలో చేరి కొద్ది దూరంపాటు సంఘీభావంగా అడుగులు కలుపుతున్నారు. ఇలా ఆద్యంతం పాదయాత్ర ఉత్సాహంగా కొనసాగుతున్నది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పొన్నమనేని బాలాజీరావు, పాల రామారావు, నాయకులు పారుపెల్లి గుణపతి, బుర్ర శ్రీనివాస్, దాసరి ఉష, సూరశ్యాం, జూపెల్లి సందీప్‌రావు, దీకొండ భూమేశ్, గుడుగులు సతీశ్, గుర్రాల శ్రీనివాస్, కూకట్ల గోపి, పసెడ్ల సంపత్, గొట్టం మహేశ్, ఏకశీల శ్రీనివాస్, వేయికండ్ల నరేందర్, బండి సంపత్, సరేశ్, కనకభూషణం సాజిద్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

'రైతు గుర్తింపు కార్డు' పైలట్ గ్రామంగా కొలనూర్

రాష్ట్రంలో ఐదు గ్రామాల్లో ఒకటి

ఓదెల, మార్చి 18: కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల అమలు కోసం రైతులకు ఇచ్చే 'రైతు గుర్తింపు కార్డు' కోసం పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ గ్రామం పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైంది. రాష్ట్రంలో మొదటి విడుతగా ఐదు గ్రామాలను ఎంపిక చేయగా, అందులో కొలనూర్‌కు చోటు దక్కినట్లు ఏవో భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అమలు చేసే ఏ పథకానికైనా ఈ గుర్తింపు కార్డునే ప్రామాణికంగా తీసుకుంటారని, ఇప్పటికే దేశంలోని 11 రాష్ట్రాల్లో అందజేశారని వివరించారు. గ్రామంలో భూమి ఉన్న ప్రతి రైతు గుర్తింపు కార్డు తీసుకోవాలని, తమ ఆధార్, భూమి పట్టా పుస్తకం, తమ సెల్‌ఫోన్‌ను వెంటబెట్టుకొని కొలనూర్ రైతు వేదిక వద్దకు రావాలని సూచించారు. బుధవారం ఉదయం 9గంటలకు రైతు వేదికలో జరిగే సమావేశానికి హైదరాబాద్ వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుంచి అధికారులు వస్తున్నట్లు వివరించారు.

ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షితులు చేసేందుకే

కాల్వశ్రీరాంపూర్, మార్చి18:. ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులను ఆకర్షితులు చేసేందుకే ట్వినింగ్స్ ఆఫ్ స్కూల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఈవో సిరిమల్ల మహేశ్ తెలిపారు. మండలంలోని పెగడపల్లి హైస్కూల్‌లో మంగళవారం ట్వినింగ్స్ ఆఫ్ స్కూల్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంకంపల్లి, మడిపల్లి కాలనీ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయంలోని పుస్తకాలను చదివారు. డిజిటల్ విదానంలో నిర్వహించబడుతున్న బోధనాభ్యాసన ప్రక్రియలను ప్రత్యక్షంగా వీక్షించారు. తరగతి గదిలో ఐఎఫ్‌పీ ప్యానెల్ బోర్డుల ద్వారా పాఠాలను ఎలా సులభంగా నేర్చుకోవచ్చో చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఇది నాణ్యమైన విద్యాబోధనకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రభుత్వ పాఠశాలల వైపు పిల్లలను ఆకర్షితులను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సింగరేణిలో పెరిగిన రాజకీయ జోక్యం

యైటింక్లయిన్ కాలనీ మార్చి 18 :సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆరోపించారు. మంగళవారం యూనియన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకం కానుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం బొగ్గు చట్టాలను మార్చి నూతన గనుల కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నదని గుర్తు చేశారు. ఈ టెండరులో సింగరేణి యాజమాన్యం పాల్గొని నూతన గనులను దక్కించుకోకపోతే మరికొద్ది రోజుల్లో సంస్థలో బొగ్గు నిల్వలు తగ్గిపోయి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా కార్మికులను మోసం చేసిందన్నారు. గెలిచిన రెండు నెలల్లోనే కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచుతామని గొప్పలు చెప్పారని గుర్తు చేశారు. ఒక్క రూపాయి పెంచకపోగా శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి ఉన్న 35వేల కోట్ల బకాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు వై. సారంగపాణి, రౌతు రమేష్, మాదాసు రవీందర్, ప్రమోద్ కాసాల్, గట్టు శ్రీనివాస్, రమేశ్, ప్రసాద్, కృష్ణ, సతీశ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పరిశీలన

ముత్తారం, మార్చి 18: మైదంబండ, హరిపురం, ముత్తారం, అడవిశ్రీరాంపూర్ లో నిర్మించిన సీసీ రోడ్లను జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారులు మంగళవారం పరిశీలించారు. 2021-24లో ఉపాధిహామీ పథకంలో రూ. 1.65 కోట్లతో సీసీ రోడ్లను అధికారులు పరిశీలించారు. ఓ గ్రామంలో రోడ్డు నాణ్యతగా లేదని అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఏఈఈ దీవ్యశ్రీ, డీఈఈ పద్మ, ఏఈ సురేశ్ పిఆర్ ఏఈ వరలక్ష్మి, ఈఈ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

ధర్మారం,మార్చి18:ధర్మారం మండలం దొంగతుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల 8వ తరగతి విద్యార్థిని రేవెల్లి శిరీష జాతీయస్తాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైంది.ఈ విద్యార్థి ని 14 వ తేది నుండి 16 వరకు వనపర్తి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలో అత్యంత ప్రతిభ కనభరిచింది. ఆమె జాతీయస్థాయి పోటీలకు ఎంపికయింది. శిరీషను మంగళవారం పాఠశాలలో హెచ్ఎం వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించి విషెస్ తెలిపారు.

మనోచైతన్యను సందర్శించిన న్యాయమూర్తి

గోదావరిఖని, మార్చి 18: మానసిక వికలాంగుల మనో చైతన్య వీటీసీ స్కూల్‌ను పెద్దపల్లి సబ్ జడ్జీ స్వప్నరాణి సందర్శించారు. ఈ మేరకు మంగళవారం మనో చైతన్యలో జరిగిన న్యాయ విజ్ఞాన సద స్సుకు హజరైన న్యాయమూర్తి మనో చైతన్య వీటీసీ స్కూల్‌ను సందర్శించి విదా ర్థు లు చెపడుతున్న పనులను పరిశీలించి నిర్వాహకుడి సేవలను కొనియాడారు. జిల్లాలో మధ్యాహ్న భోజన పథకాన్ని మనో చైతన్యలో తిరిగి పునరుద్ధరించేందుకు అధికారులతో మాట్లాడనున్నట్లు న్యాయ మూర్తి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక్క డ మనోచైతన్య వీటీసీ స్కూల్ డీ కృష్ణకుమార్, సిబ్బంది ఉన్నారు.

వృద్ధాశ్రమం సందర్శన

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 18: వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళరవారం సందర్శించారు. ఆశ్రమ నిర్వహణ, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశ్ర మంలోని వృద్ధుల యోగ క్షేమాలు తెలుసుకున్నారు. విశ్రాంతి గదులు ఏర్పాటు చేస్తామనీ, ఆర్ఓ ప్లాంట్‌ను, అంబులెన్సును ప్రభుత్వం నుంచి ఇప్పిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా సంక్షేమాధికారి వేణుగోపాల్ రావు, సీడీపీఓ అలేఖ్య, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, సీనియర్ సిటిజన్ పీటీ స్వామి, గంట సత్తయ్య, లింగ మూర్తి, వెంకటయ్య, రామచందారావు, సత్యనారాయణ, ఆశ్రమ వైద్యులు ఉద్యోగులు పాల్గొనఆ

కేక్ కట్ చేస్తున్న సింగరేణి డైరెక్టర్ల సతీమణులు

మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యం

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 18 : మహిళలలు సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో సాధికారత సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమని సింగరేణి డైరెక్టర్స్ సతీమణులు మాలతీ సూర్యనారాయణ, విజయలక్ష్మీ వెంకటేశ్వర్లు వెల్లడించారు. మంగళవారం ఆర్జీ-2 ఏరియాలోని ఎన్‌సీఓఏ క్లబ్‌లో రామగుండం రీజియన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవానిన జ్యోతి ప్రజల్వన చేసి వేడుకలను ప్రాంభించారు. కార్యక్రమంలో ఆర్జీ-1,2,3, ఏపీఏ సేవా అధ్యక్షురాల్లు వనజావెంకటయ్య, అనిత లలిత్‌కుమార్, అలివేణి సుధాకర్‌రావు, లక్ష్మీనారాయణ, లలితాగుప్తా, వాణీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అంతరాయాన్ని నిరోధించేందుకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు

- విద్యుత్ శాఖ ఎస్ఈ మాధవరావు

మంథని, మార్చి 18: వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ ఎస్ఈ మాధవరావు తెలిపారు. పలు వీధుల్లో కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లు బిగించినట్లు ఎస్ఈ మాధవరావు తెలిపారు. పట్టణంలోని శ్రీ రామకాలనీ, తమ్మిచెరువు కట్ట, బాలికల ఉన్నత పాఠశాల ఏరియా, దొంతుల వాడలో ఏర్పాటు చేసిన 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను మంగళవారం వినియోగంలోకి తీసుకొచ్చారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు.

సబ్ స్టేషన్‌లో బ్రేకర్స్ ప్రారంభం

రామగిరి మార్చి 18 : బేగంపేట, రత్నాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్‌లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన రెండు బ్రేకర్లను విద్యుత్ శాఖ ఎస్ఈ ఎస్ఈ కే మాధవరావు ప్రారంభించారు. ఒక్కో బ్రేకర్ రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్ఈ తెలిపారు.

కార్యక్రమంలో విద్యుత్ అధికారులు మంథని డివిజన్ డీఈ వీ ప్రభాకర్, మంథని ఏడీఈ ఐ.కనకయ్య బేగంపేట్ ఏఈ. కె.మహేందర్‌రెడ్డి, సబ్-ఇంజనీర్ కె.సతీష్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, లైనుమెన్లు రమేష్ , శివకుమార్, శ్రీనివాస్ ఏఎల్ఎంలు రాకేశ్, రమేశ్, అంజి,శ్రీనివాస్, చారి, ఆపరేటర్ శ్రీనివాస్ రెడ్డి, సాగర్ పాల్గొన్నారు.

వీడ్కోలు సందడి

జూలపల్లి, మార్చి 18 : జూలపల్లిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు కలిసి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఒకరికొకరూ ఆలింగనం చేసుకుని ఆత్మీయతలు పంచుకున్నారు. ఆట, పాటలతో నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. హెచ్ఎం లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విరాళాలతో ఆలయ నిర్మాణం

ఓదెల, మార్చి 18: కొలనూర్ శివారులోని గుట్టల్లో ఉన్న అతి పురాతన ఆలయాన్ని గ్రామస్తులు విరాళాలు వేసుకుని అభివృద్ధి చేసుకుంటున్నారు. ఇక్కడ వందల సంవత్సరాల క్రితం గుట్టల చోరికలో మల్లన్న ఆలయం వెలచింది. ఇంత కాలం ఈ ఆలయం నిరాధరణకు గురవగా, ప్రస్తుతం అతి పురాతన ఆలయాన్ని గ్రామస్తులు విరాళాల రూపలో డబ్బులను జమ చేసి అభివృద్ధి చేసుకుంటున్నారు. వాట్సప్ గ్రూప్ ద్వారా డబ్బులు జమ కాగా, దాదాపు రూ.లక్ష పైబడి వ్యయంతో ఆలయ అవరణలో ప్రహారీ, మెట్లను నిర్మించుకుంటున్నారు.

విద్యా సామగ్రి అందజేత

రామగిరి, మార్చి 18: రామిని రమేశ్ స్మారకార్థం ఆయన సోదరుడు రామిని గోపాలకృష్ణ ఆధ్వర్యంలో నాగిపల్లి ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్, ఏరేజర్, రబ్బర్, స్కేళ్లు పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థులు 10 జీపీఏ సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 5 వేలు నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు, నాయకులు మేదరవేన కుమార్ యాదవ్, గద్దల శంకర్, కాపురవేన భాస్కర్, చెల్కల జవహర్, మేడగొని రాజన్న, వేగోలపు శ్రీనివాస్ కొండవేన ప్రభాకర్, మట్ట రాజు, కాట అనిల్, కొండవేన సుధాకర్, మట్ట ఓదెలు, పంకు, బాలయ్య, మల్యాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ. లక్ష విరాళం అందజేత

జూలపల్లి, మార్చి 18 : జూలపల్లిలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో గోశాల నిర్మాణ పనులకు విరాళం అందించడానికి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు లోక లింగారెడ్డి ముందుకు వచ్చారు. ఈ క్రమంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ. లక్ష నగదు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఆలయ పుననిర్మాణ దాత నల్ల మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచులు దారబోయిన నరసింహంయాదవ్, పొట్టాల మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, నాయకులు కొప్పుల మహేశ్, తాటి